క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

షాద్‌నగర్: విద్యుత్ సరఫరా చేసే టవర్ల మార్పిడి కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినోద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా 33కేవీ విద్యుత్ పవర్‌ను మార్చుతున్నామని వివరించారు. ఫరూఖ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఫరూఖ్‌నగర్, ఇస్లాంపూర్ కాలనీ, అడ్వకేట్ కాలనీ, మాలిక్ కౌంటీ, సైనా కౌంటీ, సీఎస్‌కే, గోల్డెన్ పార్కు, ప్రభుత్వ ఆస్పత్రి, పాత ఆశియాన హోటల్, యాదవ కాలనీ, ఎస్సీ కాలనీ, ప్యారడైజ్ కాలనీ, మిలీనియం టౌన్‌షిప్, శ్రీనివాస్ కాలనీ, రైతు కాలనీ, నాగుపల్లి ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు.

నూతన సీఐకి సన్మానం


సీఐను సన్మానిస్తున్న కృష్ణయాదవ్

షాబాద్: షాబాద్ సీఐగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న యాదయ్యగౌడ్‌ను మంగళవారం బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు విశ్వంమాదిగ, సంజీవ, చందు తదితరులున్నారు. ఈ సందర్భంగా సీఐకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్టీసీ సేవలు వినియోగించుకోండి

కేశంపేట: ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ విలేజ్ ఆఫీసర్ వై.సంజీవకుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో ప్రయాణికులకు ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఎంతో సురక్షితమైందన్నారు.

కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ

షాద్‌నగర్: పట్టణంలోని కట్టమైసమ్మ ఆలయాభివృద్ధి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా భిక్షపతి, అధ్యక్షుడిగా శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా రోమియో రమేశ్, ప్రధాన కార్యదర్శిగా జంగరాజ్, సహాయ కార్యదర్శిగా సురేశ్, కోశాధికారిగా రాజేందర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌యాదవ్, యాదగిరి యాదవ్, బాల్‌రాజ్‌గౌడ్, నర్సింలు, వెంకటేశ్ యాదవ్, గోపాల్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్, భరత్, రవి, నర్సింలు, శేఖర్, సిద్దు, శ్రీనివాస్, కృష్ణ, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

శంకర్‌పల్లి: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మోకిల సర్పంచ్ పట్లోళ్ల సుమిత్రా మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం

షాబాద్: గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని మద్దూరు సర్పంచ్ నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని మద్దూరులోని 4వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవినాయక్, వార్డు సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, విఘ్నేశ్‌గౌడ్, రమేశ్, శ్రీధర్‌రెడ్డి గ్రామస్తులు తదితరులున్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్


ఎంపీఓకు సమ్మె నోటీసు ఇస్తున్న దేవేందర్

షాబాద్: గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 6 నుంచి సమ్మె చేస్తున్నట్లు సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీఓ హన్మంత్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, ఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ యూనియన్ మండల నాయకులు నరసింహ, భీమ య్య, సుగుణమ్మ, అనంతయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రైతు బీమా.. అన్నదాతకు ధీమా

రైతుబీమా అన్నదాతల కుటుంబాల్లో భరోసా నింపుతున్నది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. రైతు ఏ కారణంతో మృతి చెందినా వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థికసాయం అందజేసి అండగా నిలుస్తోంది.

- పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా
- 15 రోజుల్లోనే నామినీ ఖాతాలో రూ.5లక్షలు జమ
- మండల వ్యాప్తంగా 150 మందికి రూ.7.50 కోట్లు అందజేసిన ప్రభుత్వం



నందిగామ: అన్నదాతలు ఏ కారణంతోనైన మృతి చెందినా వారిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబసభ్యులు రోడ్డున పడకుండా ఉండేందుకు.. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబీమా పథకం మండలంలో విజయవంతంగా కొనసాగతోంది. మండల పరిధిలో నందిగామ, మామిడిపల్లి రెండు క్లస్టర్లు ఉన్నాయి. ఐదు రెవెన్యూ గ్రామాలు (18 గ్రామ పంచాయితీలు)లో 17,546 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా 9,356 మంది పట్టాదారులు ఉన్నారు. ఈ పథకం 2018 ఆగస్టు 14 నుంచి అమలులో ఉండగా మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 154 మంది రైతులు పలు కారణాలతో మృతి చెందారు. వారి నామినీల్లో ఇప్పటికే 150 మందికి రూ.5లక్షల చొప్పున రూ.7.50 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. మరో నలుగురి రైతుల డ్యాకుమెంట్లు ఎల్ఐసీ వద్ద ప్రాసెస్‌లో ఉన్నాయి.

కుటుంబీకులకు ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకం ద్వారా చిన్న, సన్నకారు, పెద్ద రైతులు, కుల, మతాలకతీతంగా ఎలాంటి పైరవీలకు తావులేకుండా మృతి చెందిన రైతు నామినీ పేరుపై బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండటంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కలుగుతోంది.

గుంట భూమి ఉన్నా అర్హులే

రైతు బీమా పథకాన్ని పొందేందుకు రైతు పేరిట ఒక్క గుంట భూమి ఉన్నా బీమాకు అర్హుడే. బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ నిబంధనల ప్రకారం 18 నుంచి 59 ఏండ్ల వయస్సు ఉన్న రైతులు అర్హులు. రైతుబంధు అందుతున్న రైతులందరికీ ఈ బీమా వర్తిస్తోంది. ఇందుకు చెల్లించాల్సిన ప్రీమియం ప్రభుత్వమే ఎల్ఐసీకి అందజేస్తుంది.

దరఖాస్తు విధానం

- చనిపోయిన రైతు వయస్సు 59 ఏళ్లకు మించరాదు
- పట్టాదారు పాసుపుస్తకం, నామినీ, రైతు బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, డెత్ సర్టిఫికెట్‌ను దరఖాస్తు ఫారానికి జతచేయాలి
- ఎల్ఐసీ ఐడీ, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను రైతు చనిపోయిన వారంలోపు సంబంధిత ఏఈఓ, ఏఓలకు అందజేయాలి.
- అనంతరం 15 నుంచి 20 రోజుల లోపు నామినీ ఖాతాలోకి రూ.5లక్షలు జమవుతాయి.

"అప్పులు తీర్చాం



నా భర్త జెట్ట శివకుమార్ అనారోగ్యంతో చనిపోయాడు. దీంతో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నాను. 15 రోజుల్లో రూ.5లక్షలు నా బ్యాంకు ఖాతాలోకి జమయ్యాయి. ఈ డబ్బుతో తమ అప్పులు తీర్చుకున్నాం. అవసరాలకు ఉపయోగించుకుంటున్నాం.

– జెట్ట శాంతమ్మ, మొత్కులగూడ

కుటుంబాలకు అండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకం మా కుటుంబాలకు అండగా ఉంటుంది. నా కుమారుడు చిల్కూరి శ్రీనివాస్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో నగదు నా ఖాతాలో జమ చేశారు.

– చిల్కూరు బాలమణి, బండోనిగూడ

15 రోజుల్లోనే ఖాతాలోకి..



రైతులు ఏ కారణంతో చనిపోయినా వారి కుటుంబ సభ్యులు వారంలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటుగా సబంధిత పత్రాలు అన్ని సక్రమంగా అందిస్తే కేవలం 15 రోజులలో బీమా సొమ్ము నామినీ ఖతాలోకి జమవుతుంది. మండలంలో ఇప్పటికే 150 మంది లబ్ధిదారులకు రూ.7.50 కోట్ల వరకు వారి వారి ఖాతాల్లో జమయ్యాయి.

– రవి, ఏఈఓ, నందిగామ

పదవులకే వన్నె తెచ్చిన నేత రోశయ్య


షాద్‌నగర్: రోశయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు

పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సేవలు మరువలేవని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం రోశయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మహానేత వాక్చాతుర్యం ఆయన సమయస్ఫూర్తికి నిలువుటద్దమన్నారు. రాజకీయాల్లో అత్యున్నత విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరనిలోటు అన్నారు. ప్రజలకు చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవికుమార్‌గుప్తా, నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, రఘు, కృష్టారెడ్డి, అందె మోహన్, ఖదీర్, ముబారక్ అలీ, శ్రీను నాయక్, షర్ఫొద్దీన్, సీతారాం, నరేశ్, గోపీ నాయక్, శ్రీధర్, శక్రు నాయక్, శీను నాయక్, అశోక్, నవీన్, దేవేందర్, శేఖర్, మహేశ్, రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం

షాబాద్: తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆస్పల్లిగూడ స్టేజీ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. రోశయ్య ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చెన్నయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు కుద్దూస్, ఆంజనేయులు, మల్లేశ్, జంగయ్య, శేఖర్, గౌరీశ్వర్, విఠల్‌రెడ్డి, మల్లయ్యగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కుమార్, అక్బర్, శ్రీకాంత్, మహేందర్, కృష్టారెడ్డి పాల్గొన్నారు.

పోరాట యోధుడు కొమురయ్య


చేవెళ్ల: దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, సంఘం నాయకులు

దొడ్డి కొమురయ్య విగ్రహానికి నేతల నివాళి

చేవెళ్ల: మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద మంగళవారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. దొడ్డికొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిదాత అన్నారు. భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన నిప్పు కణిక అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, నాయకులు ప్రభాకర్, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, కురుమ సంఘం అధ్యక్షుడు కసిరె వెంకటేశ్, ఉపాధ్యాక్షుడు దండు సత్తి, ప్రధాన కార్యదర్శి కుమార్, సంఘం నాయకులు గుత్తి మల్లేశ్, రాములు, పాండు, నర్సింలు, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నేతల నివాళి

దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు వేర్వేరుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య పోరాట ప్రతిమను గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, రవికాంత్‌రెడ్డి, ఆగిరెడ్డి, యాదయ్య, రాములు, బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, కృష్ణ, సత్యనారాయణ, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

తొలి అమరుడు..

మొయినాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోదుడు దొడ్డి కొమరయ్య అని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. కొమరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దర్గ మహేందర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు నరేందర్, నాయకులు రాజమల్లేశ్, పాండు, మాణిక్యం, మల్లేశ్, శ్రీశైలం, మహేశ్, ప్రవీణ్, మనోజ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపు.. గిరిజనుల చూపు

పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ రూరల్: ఆదివాసీ గిరిజనులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రిగాయిగుట్టతండా పంచాయతీ పరిధిలో మంగళవారం బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎస్టీ సెల్ తాలూకా, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనునాయక్, రవినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శంకర్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జగన్‌నాయక్, రాజునాయక్, శ్రీనునాయక్, నవీన్‌నాయక్, శ్రీను, రవినాయక్, రమేశ్ నాయక్, రామ్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, మోహన్‌నాయక్, నర్సింహ, దశరథ్, గోపాల్, రవి, హన్మంతు, మంగ్యా, నరేశ్, శ్రీకాంత్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌నాయక్, రమేష్‌నాయక్, కుమార్‌నాయక్ , సంజునాయక్, గణేశ్‌నాయక్, నరేష్‌నాయక్, శంకర్‌నాయక్, లచ్చునాయక్, రాందాస్‌నాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి శంకర్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో నాభిశిల(బొడ్రాయి), మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, వార్డు సభ్యులు శేఖర్, నర్సింలు, రాఘవేందర్, దేవేందర్, నారాయణనాయక్, భిక్షపతి, రామస్వామి, నాగరాజు, నర్సింలు, నాని, రమేశ్, జంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో స్వచ్ఛంద చేరికలు

కొందుర్గు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకంపోయి స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి రాజు ఆధ్వర్యంలో జిల్లేడ్ చౌదరిగూడ మండల పెద్దఎల్కిచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లేశ్, దామోదర్ రెడ్డి, రజిత, సలీం, వెంకట్రాములు, వెంకటనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


షాద్‌నగర్ రూరల్: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లిశంకర్

నిందితులను కఠినంగా శిక్షించాలి


ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

పీఎస్‌లో నాయకుల ఫిర్యాదు

శంకర్‌పల్లి: మండల పరిధిలోనలి టంగటూరులోని పురాతన శివాలయాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ మండల నాయకులు గ్రామస్తులతో కలిసి మోకిల పీఎస్‌లో ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 453లో రెండెకరాల విస్తీర్ణంలో శంభుదేవుడి ఆలయం(శివాలయం) ఉండేది. భూయజమానులైన ముస్లింలు 300 ఏళ్లుగా ఆలయాన్ని కాపాడుతున్నారని గతేడాది నగరానికి చెందిన వారు భూమి కొనుగోలు చేశారు. ఈ క్రమంలో నాలుగు రోజులుగా గ్రామస్తులకు, పంచాయతీ పాలకవర్గం వారికి ఎటువంటి సమాచారం లేకుండా ఆలయాన్ని కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయాన్ని పూర్వం ఎలా ఉందో అంతే విస్తీర్ణంలో పునఃనిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మాజీ సర్పంచ్ బద్దం నర్సింహారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు వసంతం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రంగారెడ్డి, శంకర్‌పల్లి ఏఎంసీ డైరెక్టర్ జంగయ్య, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పనిసరి

తహసీల్దార్ అజీం అలీ

కేశంపేట: విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పక పాటించాలని తహసీల్దార్ అజీం అలీ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని సంగెం, పాటిగడ్డ, కొత్తపేట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ తప్పక పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని సంగెం, పాటిగడ్డ, కొత్తపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహించేందుకు కేంద్రాలు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

చేవెళ్ల ఎస్‌హెచ్‌ఓ బాధ్యతల స్వీకరణ


సీఐ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: చేవెళ్ల ఎస్‌హెచ్‌ఓగా సీఐ లక్ష్మారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. శంకర్‌పల్లి పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీపై చేవెళ్ల పీఎస్‌కు వచ్చారు. సీఐను సన్మానించిన వారిలో నాయకులు అనంత్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళి


అల్లూరి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

కేశంపేట: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్హొంకర్ శివాజీ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వందేమాతరం అనే నినాదంతో గిరిజనులను ఏకం చేసిన మహావీరుడు అల్లూరి అన్నారు. బ్రిటీష్ వారి గుండెల్లో గుబులు పుట్టించి మన్యం ప్రాంతంలోని గిరిజనులను ఏకం చేసి పోలీస్ స్టేషన్‌ల పై దాడులు చేసి స్వాతంత్ర్య ఉద్యమకారులకు ఆయుధాలు అందించి పరాయి దేశస్తులను ముప్పులు తిప్పలు పెట్టిన మహావీరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, జంగయ్య చారి, బాలస్వామి, రాఘవేంద్రచారి, శ్రీను, భాస్కర్, రాములు, శరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

జగతిని జాగృతం చేసిన మేధావి వివేకానంద

అఖిల భారత యాదవ సంఘం కార్యవర్గ సభ్యుడు రవియాదవ్

మొయినాబాద్‌రూరల్: భారతీయ ఆధ్యాత్మిక విశిష్టత ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వామి వివేకానంద అని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముదిగొండ రవియాదవ్ అన్నారు. మంగళవారం స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ ప్రపంచ జగతిని జాగృతం చేసిన మహామేధావి స్వామి వివేకానంద అన్నారు. ప్రతీ ఒక్కరు ఆయన అడుగు జాడల్లో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హిమాయత్‌నగర్ అధ్యక్షుడు నర్సింహ, ఉపసర్పంచ్ శ్యాంరావు, కాంగ్రెస్ నాయకులు షాబాద్ దర్శన్, మాణయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్ రూరల్: వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రవియాదవ్ తదితరులు

మోదీ పాలనలో అభివృద్ధి పరుగులు

బీజేపీ మండల విస్తారక్ శబరి గిరీష్

షాబాద్: ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని బీజేపీ మండల విస్తారక్ శబరి గిరీష్, నరసింహ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం షాబాద్‌లో గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్, మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, శ్రీశైలం, మహేశ్, రాఘవేందర్, సురేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, రాకేశ్ తదితరులున్నారు.

గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయండి

కేశంపేట: కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని బీజేపీ నేత రాజేంద్రన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సుందరాపూర్, కేశంపేట, చింతకొండపల్లి, వేములనర్వ, మంగళగూడెం, సంగెం, కోనాయిపల్లి గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు పసుల నర్సింహ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తమిళనాడు రాష్ట్రానికి చెందిన పార్టీ నేత రాజేంద్రన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో గ్రామస్థాయిలో బూత్ కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాంగౌడ్, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, నర్సింహ, ఐలయ్య, హరికృష్ణ, పర్వతాలు, అంజయ్య, శేఖర్, సందీప యాదయ్య, శివాజీ, మల్లేశ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీను, రాఘవేంద్రచారి, మల్లేశ్, శ్రీను పాల్గొన్నారు.

భవిష్యత్ నిర్మాణంలో గురువులది కీలక పాత్ర

పతంజలి యోగా వ్యవస్థాపకుడు పానుగంటి శశిధర్

షాద్‌నగర్ రూరల్: భవిష్యత్ నిర్మాణంలో గురువులది కీలక పాత్ర ఉంటుందని పతంజలి యోగా వ్యవస్థాపకుడు పానుగంటి శశిధర్ అన్నారు. గురుపౌర్ణిమను పురస్కరించుకొని సోమవారం రాత్రి యోగా గురువు పానుగంటి శశిధర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుకే దక్కుతుందన్నారు. విద్యాబుద్ధులు నేర్పి జ్ఞానవంతులుగా తీర్చి దిద్దేవారు గురువులన్నారు. గురువు చెప్పిన విషయాలను ఏకాగ్రతతో ఆలోచిస్తే జ్ఞానవంతులవుతారని అన్నారు. సమాజంలో గురు శిష్యుల బంధం విడదీయలేదని అన్నారు. భవిష్యత్‌లో శిష్యుడు గురువుకన్నా ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ గురుభక్తిని మరిచిపోవద్దని అన్నారు. కార్యక్రమంలో యోగా గురువులు కుమారస్వామి, వెంకటయ్య, రామయ్య, విజయ్ కుమార్, గవయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.